
నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 11 ఏప్రిల్ 2024


## త్రాగునీటి సరఫరా ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి

- పక్క ప్రణాళికతో త్రాగునీటి సరఫరా
- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధర పై కోనుగోలు
- పాఠశాలలో మౌలిక వసతుల పనులు అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా పూర్తి చేయాలి
- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బల నియంత్రణ చర్యలు చేపట్టాలి.
- త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పన పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి






వివరాలు 8లో

## అల్లాదుర్గం ప్రెస్ కొత్త కార్యవర్గం ఎన్నిక

: తొలి అధ్యక్షుడిగా గొండ రఘుపతి



వివరాలు 4లో

# పాల పొంగులా కాంగ్రెస్ పాలన

- ఆభయ హస్తం కాదు..శూన్య హస్తం.
- చెడ్డి గ్యాంగ్ లీడర్ లా రేవంత్ రెడ్డి మాటలు.
- మెదక్ గడ్డ గులాబీ అడ్డా
- లోకల్ లీడర్ వెంకట్రామరెడ్డి గెలుపు ఖాయం.
- మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు.



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; 6 గ్యారంటీలు అంటూ..అభయ హస్తం అంటూ అధికారంలోకి వొచ్చిన రేవంత్ సర్కార్ ప్రజలకు శూన్యహస్తం అందించిందని మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఎద్దేవా చేశారు.పటాన్ చెరు మండలంలోని రుద్రారం గ్రామంలోని గణేష్ గడ్డ లో గల శ్రీ గణేష్ దేవాలయం లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి లతో కలిసి ప్రచార రథాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలో కాంగ్రెస్ నాయకులు అచరణ సాధ్యం కాని, అలివి కాని హామీలు ఇచ్చి ప్రజలను దోఖా చేసిందన్నారు..మార్పు మార్పు అని ఉన్న సంక్షేమ పథకాలకు కొత్త పెట్టారన్నారు.పాల పొంగులా కాంగ్రెస్ పాలన అసలు స్వరూపం భయటపడిందన్నారు..6 గ్యారంటీల కోసం రాహుల్, ఏఐసీసీ మాట అన్నారని, 120 రోజులు గడుస్తున్నా అమలు చేయడం లేదన్నారు..



## వంద రోజుల్లోనే... అభివృద్ధి పరుగులు

- వివిధ పథకాల ద్వారా 15 కోట్ల రూపాయల నిధులు
- టీఎస్ఎఫ్ఐడిసి పథకం ద్వారా 62.11 కోట్ల రూపాయలు
- మెదక్ పట్టణంలో చౌరస్తాల సుందరీకరణతో పాటు పార్క్ నిర్మాణం
- తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క ఎంపి సీటురాదు
- మెదక్ పార్లమెంట్ స్థానాని కాంగ్రెస్ పార్టీయే కైవసం చేసుకుంటుంది
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



వివరాలు 2లో

## పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

- కాలం చెల్లిన రియాక్టర్లను మార్చాలి.
- ప్రమాదాలు జరగకముందు అలారం వచ్చే ఏర్పాటు చేసుకోవాలి.
- రసాయనిక పరిశ్రమల భద్రతపై అధికారులు పారిశ్రామికవేత్తలతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; రసాయనిక పరిశ్రమలలో కాలం చెల్లిన భద్రతా పరికరాలను తొలగించి ఆధునిక పరిజ్ఞానంతో కూడిన భద్రతా పరికరాలు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ పారిశ్రామిక భద్రత, స్టాండర్డ్ ఆపరేటివ్ ప్రొసీజర్ పై జిల్లాలోని పారిశ్రామికవేత్తలు పరిశ్రమల శాఖ అధికారులు అగ్నిమాపక శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

వివరాలు 2లో

# పాల పొంగులా కాంగ్రెస్ పాలన

- ఆభయ హస్తం కాదు..శూన్య హస్తం.
- చెడ్డి గ్యాంగ్ లీడర్ లా రేవంత్ రెడ్డి మాటలు.
- మెదక్ గడ్డ గులాబీ అడ్డా
- లోకల్ లీడర్ వెంకట్రామరెడ్డి గెలుపు ఖాయం.
- మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు.



మొదటిపేజీ తరువాయి...
మహాలక్ష్మి పథకం లో 18 ఏళ్ళు నిండిన మహిళలకు నెలకు 2500 ఇస్తామన్నారు..రాష్ట్రంలో ఉన్న ..1.42 కోట్ల మంది మహిళలకు కాంగ్రెస్ బాకీ పడిందన్నారు....42 లక్షల పించిన్ దారులు ఉన్నారని వారికి నెలకు 4వేలు ఎప్పుడిస్తారో చెప్పాలన్నారు.నాడు నిరుద్యోగ భృతి ఇస్తామని రాహుల్, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి లు మాట్లాడారని, నేడు తోక ముడిచారన్నారు.. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వడం లేదని,కేసీఆర్ కిట్ బంద్ అయిందని, కళ్యాణ లక్ష్మి కి తులం బంగారం, వడ్లకు బోనస్ 500 ఏమాయే..అని ఆయన ప్రశ్నించారు.. వరి పంటకు బోనస్ 500 ఇవ్వాలని మాజీ సీఎం కేసీఆర్ అడుగుతే..సీఎం రేవంత్ రెడ్డి అవాకులు, చెవాకులు ప్రేలుతున్నారని, నువ్ సీఎం వా లేక చెడ్డి గ్యాంగ్ సభ్యుడివా..అని విమర్శించారు.నీకు చేతనైతే 2 లక్షల రుణమాఫీ చెయ్యి,రైతు భరోసా ఇవ్వు కరెంటు బాగా ఇవ్వు.ఫేక్ వార్తలు, లీక్ వార్తలు ఎన్ని రోజులో సాగవన్నారు.మెదక్ గడ్డ బీఆర్ఎస్ పార్టీకి అడ్డ అని, 2001 నుండి ఇక్కడ మెదక్ పార్లమెంటు లో బీఆర్ఎస్ హవా కొనసాగుతుందన్నారు..మన ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి లోకల్..అని, తెల్లాపూర్ లో నివాసం ఉంటున్నాడని,మొన్న ఎన్నికల్లో 38 ఓట్లు .మహిపాల్ అన్న వేసి గెలిపించారని గుర్తు చేశారు.11 ఏళ్ళు ఉమ్మడి మెదక్ జిల్లా లో పనిచేసిన,విద్యావంతుడు వెంకట్రామరెడ్డి ని .గెలిపించు కుంటే ఎంతో మేలు జరుగుతుందన్నారు.పార్లమెంటు లో తెలంగాణ గళం వినిపిస్తాడు దుబ్బాకకు చెందిన అనాధ పిల్లలు సహాయం కోసం వొస్తే అదుకున్నారు..

సిద్దిపేట లో హమాలీ కార్మికుని కుమార్తె కు ఎంబిబిఎస్ సీటు వొస్తే అదుకోవడం తో పాటు.ఆమె చెల్లెకు ఎంబిబిఎస్ లో సీటు వొస్తే చదివించిన గొప్ప మనసున్న వ్యక్తి వెంకట్రామరెడ్డి అని పేర్కొన్నారు.ధనం తో పాటు దాన గుణం ఉన్న వ్యక్తి కాబట్టే 100 కోట్ల తో ట్రస్టు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మంత్రిగా ఉన్న సమయంలో నాతో పాటు అర్ధరాత్రి వరకు వెంకట్రామరెడ్డి నాతో పనిచేశాడని గుర్తు చేశారు.మన పఠాన్ చేరు అభివృద్ధి గురుంచి కాలుష్య నివారణ కోసం, మెట్రో పొడగింపు కోసం, కృషి చేస్తాడన్నారు.. ఎంపీ గా గెలిచిన తర్వాత

మహిపాల్ రెడ్డి తో పాటు వెంకట్రామరెడ్డి తోడు గా ఉంటారన్నారు.మొన్న ఎన్నికల్లో కష్ట పడ్డట్లు మళ్లా కష్ట పడాలని, మీకోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.దుబ్బకలోఎడ్లు నాగలి, నిరుద్యోగ భృతి, దుబ్బాకకు రైలు బండి అని హామీలు ఇచ్చి మోసం చేసిన రఘునందన్ రావు ను అక్కడ చిత్తు గా ఓడించారని.అక్కడ చెల్లని వ్యక్తి ఇక్కడ పఠాన్ చేరు లో ఎలా చెల్లుతాడన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి జాతకం మాకన్నా ఎక్కువ మీకే తెలుసన్నారు..గణేష్ గడ్డ మనకు అచ్చి వొచ్చిన గడ్డ అని, ఇక్కడ 3 సార్లు ఇక్కడ ఎమ్మెల్యే ఎన్నికల్లో మహిపాల్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, వాహన పూజకు జెండా ఊపడం జరిగిందని, ఘన విజయం సాధించడం జరిగిందన్నారు....నేడు వెంకట్రామరెడ్డి తో కలిసి పూజలు నిర్వహించడం జరిగిందని, గెలుపు కూడా ఖాయమన్నారు.

### మినీ ఇండియా లో భారీ మెజారిటీ అందిస్తాం.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

మినీ ఇండియా గా పేర్కొనే పఠాన్ చేరు లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి కి భారీ మెజారిటీ అందిస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.పటాన్ చెరు లో 6 లక్షల ఓట్లు ఉన్నాయని, మెజారిటీ ఓట్లు రావడం ఖాయమని, పార్టీ శ్రేణులు ఉత్సాహం తో పనిచేయాలన్నారు..ఈనెల 13న సాయంత్రం 4గంటలకు సిఎమ్మార్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం....నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున పాల్గొని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### రికార్డు మెజార్టీ అందిస్తాం.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రాబోయే లోక్ సభ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకరామిరెడ్డికి రికార్డు మెజార్టీ అందిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పదేళ్ళలో పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్దికి ప్రతీకగా నిలిపామని తెలిపారు. బూత్ స్థాయి నుండి బిఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉందని, ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి వెంకటరామిరెడ్డి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### నన్ను ఆశీర్వదించాలి..అండగా ఉంటాం ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి

కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గా 11 ఏళ్ళు మీతో పనిచేశానని, ఎంపీ అభ్యర్థి గా ప్రజా సేవకోసమే వొస్తున్నానని అశీర్వదించాలని అండగా ఉంటానని ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి కోరారు..నేను పఠాన్ చేరు నియోజకవర్గంలో ని తెల్లాపూర్ వాసినని, ఏ కష్టం వొచ్చినా పిలవగానే వొచ్చి అండగా నిలుస్తానన్నారు..ట్రస్టు ద్వారా నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు..

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వంద రోజుల్లోనే... అభివృద్ధి పరుగులు

- వివిధ పథకాల ద్వారా 15 కోట్ల రూపాయల నిధులు
- టీఎస్ఎఫ్ఐడిసి పథకం ద్వారా 62.11 కోట్ల రూపాయలు
- మెదక్ పట్టణంలో చౌరస్తాల సుందరీకరణతో పాటు పార్క్ నిర్మాణం
- తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క ఎంపి సీటురాదు
- మెదక్ పార్లమెంట్ స్థానాని కాంగ్రెస్ పార్టీయే కైవసం చేసుకుంటుంది
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మొదటిపేజీ తరువాయి...
మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గత పదేండ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు జరిగినాయ అంటే బూతద్దంలో పెట్టి చూడాల్సిన పరిస్థితి దాపురించిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మండిపడ్డారు. ఎక్కడ చూసినా అవినీతి లెక్కలు తప్ప అభివృద్ధిని చేసిన పాపాన పోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఆరుగ్యారెంటీల పథకాల అమలుతో పాటు నియోజక వర్గాలను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని ఆయన అన్నారు. మెదక్ నియోజక వర్గానికి ఎంజీఎన్ఆర్ఇజీఎస్ ద్వారా 15 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు, ఎస్.డి.ఎఫ్., ద్వారా 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో పాటు మెదక్ పట్టణానికి టిఎస్ఎఫ్ఐడిసి ద్వారా 37.5 కోట్లు, రామాయంపేట పట్టణ అభివృద్ధి పనులకు 25.06 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను శంఖుస్థాపన చేసుకున్నామని ఆయన తెలిపారు. మొత్తంగా నియోజక వర్గ అభివృద్ధికి వంద రోజుల్లో రూ. 88.00 కోట్లతో శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు. అలాగే పట్టణాలను సుందరీకరించుకునేందుకు అందమైన చౌరస్తాల నిర్మాణంతో పాటు మెదక్ పట్టణంలో పార్క్ నిర్మాణం, మెదక్ ఖిల్లా ను అభివృద్ధి పర్చడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే మరింతగా అభివృద్ధికి నిధులు మంజూరు చేయించుకొని మెదక్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో మొట్టమొదటి స్థానంలో ఉంచుతానని ఆయన తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్కసీటు కూడా రాదని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని ఇంధిరా గాంధీ గెలిచిన తరువాత నేడు మా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన తెలిపారు. మెదక్ ఎంపి స్థానాని కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిఫ్ట్ ను ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

మొదటిపేజీ తరువాయి...
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమల ప్రతినిధులు తమ యూనిట్లలో అగ్ని ప్రమాదాలు , పేలుడు లను నివారించడానికి ఏ రకమైన పద్ధతులను పాటిస్తున్నారు వివరాలు అందించాలన్నారు. గత 5 సంవత్సరాలనుండి ఇప్పటివరకు ప్రమాదాలు జరిగిన రసాయన పరిశ్రమల జాబితాను సమర్పించాలని, అలాగే రియాక్టర్ల జీవిత కాలాన్ని ధ్రువీకరించే మూడవ పార్టీ తనిఖీ నివేదికలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల తనిఖీ నివేదికలో సమర్పించాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ నెల మూడోవారంలోఅనుభవజ్ఞులైన వ్యక్తులతో పారిశ్రామిక భద్రత – స్టాండర్డ్ ఆపరేటిన్ నోట్ గ్రా ప్రొసీజర్స్ (ఎస్ఓపి) సంగారెడ్డి జిల్లా లోని అన్ని రసాయన పరిశ్రమలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పరిశ్రమ శాఖ అధికారులు ఆదేశించారు.పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల శాఖతో సమన్వయ చేసుకొని, పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్నిఏర్పరచుకోవాలని అన్నారు.ప్రతి కంపెనీ నీ జిల్లా పరిశ్రమల శాఖ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీ ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలునిర్వహించాలన్నారు. రియాక్టర్లు ఉన్న పరిశ్రమలు లాక్ బుక్ నిర్వహించాలి. ప్రతి కంపెనీలో సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలి, కెమికల్ ఫ్యాక్టరీలలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి ప్రతి కంపెనీ కార్మికులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు . గత ఐదు సంవత్సరాలలో జిల్లాలోని ఏ పరిశ్రమలలో ప్రమాదాలు జరిగాయి, ఇక ముందు ప్రమాదాలు జరగకుండా ఈ రకమైన చర్యలు తీసుకున్నారు ఇలాంటి పూర్తి వివరాలతో కూడిన నివేదికను అందించాలని పరిశ్రమల శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలలో భద్రత నియమాలు పాటించాలి పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్,పి సి బి అధికారి గీత, పటాన్ చెరు ఇండస్ట్రియల్ అధికారి కుమార్ పాఠక్,ఎమ్మెస్ఎన్ , మైలాన్ లేబొరేటరీస్, అప్టిమస్ ఫార్మా, గ్లాండ్ ఫార్మా పరిశ్రమల నుండి అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

రామచంద్రపురం 112వ డివిజన్లో ఉన్న శ్రీనివాస్ నగర్ కాలనీ ఈద్గా లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేయనున్న సందర్భంగా ఈద్గా చుట్టూ ప్రక్కల మరియు ఈద్గాలో పలు ఏర్పాట్లను పరిశించి అలాగే జిహెచ్ఎంసి సిబ్బందితో ఈద్గా లో శుభ్రం చేయించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .వారితో హబీబ్,నయీమ్,అక్బర్,నజీర్, అఖిల్,పాటి సత్యనారాయణ,వెంకటేశ్వర్లు?



# గీతం స్కాలర్ అనుపమకు పీహెచ్‌డీ



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హై దరాబాద్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని ఎన్.అనుపమ డాక్టరేట్ అర్హత సాధించింది. 'తరగతి అసమతుల్యత డేటా స్ట్రీమ్ లలో సమర్ధవంతమైన అభ్యాసం కోసం నూతన అల్గారిథమిక్ విధానం'అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ వదలి రవిశంకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు, డేటా స్ట్రీమ్ లలో తరగతి అసమతుల్యత సవాలు సమస్యను పరిష్కరించడంపై ఈ పరిశోధన దృష్టి సారించిందని, ఇది మెషీన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ రంగంలో కీలకమైన అంశమని తెలిపారు. స్ట్రీమింగ్ డేటా దృశ్యాలలో ఎదురయ్యే తరగతి అసమతుల్యత సమస్యలను తగ్గించడానికి ఆమె అధ్యయనం వినూత్న అల్గారిథమిక్ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నించిందన్నారు. ఖచ్చితమైన పరిశోధన, ప్రయోగాల ద్వారా, అనుపమ ఐఓఎస్ డిఎస్, ఐఎఫ్ఎస్సి డిఎస్,ఐయుఎస్ డిఎస్, ఎంఓఐఎస్డిఎస్ అనే నాలుగు నూతన పద్ధతులను పరిచయం చేసిందని, ప్రతి ఒక్కటీ డేటా స్ట్రీమ్ లలో తరగతి అసమతుల్యతలను సమర్థంగా నిర్వహించడంలో మంచి ఫలితాలను అందిస్తోందని డాక్టర్ రవిశంకర్ వివరించారు. అనుపమ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవి ద్యాలయం,హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరక్టర్ డీసీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య ,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ మహబూబ్ బాషా షేక్స్,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు ,సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటుతో వాత పెడతాం

- గౌడ్‌లను విస్మరిస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పుట్టగతులు ఉండవు
- ఒక్క టికెట్ కేటాయించకపోవడం వివక్షగా భావిస్తున్నాం
- గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న గౌడులకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క టికెట్ కేటాయించకపోవడం ఆ పార్టీకి తీరని నష్టమని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ వెల్లడించారు. బలమైన గౌడులను విస్మరిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్త చాటడం ఖాయమని అన్నారు. సర్ధార్ సర్వాయి పాపన్న వారసత్వాన్ని వునికి వుచ్చుకున్న గౌడ సామాజిక వర్గం, అన్నీ వర్గాలతో కలిసి మెలిసి ఉంటు... తెలంగాణ రాష్ట్ర సాధన లో వీరోచితమైన పాత్ర పోషించి రాష్ట్ర సాధన లో ముందడుగు వేసిన విషయం తెలియంది కాదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రెండు పార్లమెంట్ టిక్కెట్లు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఈ దఫా గౌడ్ లకు మొండి చేయి చూపడం వివక్షగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గౌడ వర్గానికి



సామాజిక గౌరవం కాంగ్రెస్ పాలనలో దక్కకపోవడం కండనీయమని వాపోయారు. ఒక వైవున రాహుల్ గాందీ కుల గణన ,సామాజిక న్యాయం గురించి మొన్న జరిగిన తుక్కుగూడ సభలో గంటాపదంగా చెప్పిన విషయం తెలంగాణ ప్రజలు మర్చిపోలేదన్నారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సామజిక న్యాయానికి తూట్లు పొడిచి ,గౌడ సామాజిక వర్గానికి మొండి చేయి చూపడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధినాయకత్వం ఇప్పటికైన బిసి గౌడ సామాజిక వర్గాన్ని గుర్తించి గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీకి ఎన్నో ఏండ్లు గా సేవ చేస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్, గతంలో కంటెస్టేడ్ ఎంపి గా పోటిచేసిన పల్లే లక్ష్మణ్ గౌడ్ లాంటి ఎంతోమంది ఉద్దండ నేతలున్నా ... అవకాశం ఇవ్వకపోవడం గర్హనీయమని అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఇచ్చిన సామాజిక గౌరవాన్ని కాంగ్రెస్ కూడా పాటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటుతో వాత పెట్టి, తమ చైతన్యం, సత్తా చూవుతామని అంబాల నారాయణ గౌడ్ స్పష్టం చేశారు.

# సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య సేవలు హర్షణీయం

## మెగా రక్త దాన శిబిరం ప్రారంభోత్సవంలో మాజీ కార్పోరేటర్ లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్ న్యూస్:తలసేమియా బాధితులకు రక్తం అందించేందుకు మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని సాహెబ్‌నగర్ కళ్యాణ మండపంలో బుధవారం మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు, స్థానికులు వచ్చి రక్త దానం చేయగా వారిని ఆమె అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తలసేమియా బాధితులకు సకాలంలో రక్తం అందకపోవడం వల్ల భారత దేశంలో ప్రతి రోజు 12 వేల మంది చనిపోతున్నారన్నారు. తలసేమియా బాధితులకు కోసం రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. సమాజ హితం కోరుతు శంకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయని ఆమె కొనియాడారు. కోవిడ్ సమయంలో పేదలకు నిత్యావసర సరుకులు, పండ్లు, మందులు పంపిణీ చేయడం, బాధితులను దగ్గరుండి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయించడం లాంటి సేవలు హర్షణీయమన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి చేపూరి శంకరయ్య పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకృతి సుదాకర్, ఎస్‌సిఆర్‌పిఎస్ చైర్మన్ గంగం శివశంకర్, బోడ రాజశేఖర్, నిమ్స్ సూపరింటెండెంట్ యాదయ్య, కేంద్ర ఫిలం సెన్సార్ బోర్డు సభ్యులు కృష్ణాదిశేషు పెంటపాటి, ఎస్సీ వెల్ఫేర్ అధ్యక్షులు పి. జగ్‌మోహన్, రాజు, రమేష్ నాయుడు, మదర్ తెరిస్సా సొసైటీ సభ్యులు చేపూరి సునీత, గంజి వెంకటేశం, మేరీ, చైతన్య, అనూష, అర్జున్, వైద్య సిబ్బంది అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, అనురాధ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



## జలమండలి ఆధ్వర్యంలో 101 చలివేంద్రాల ఏర్పాటు

- రంజాన్ కు ప్రత్యేక ఏర్పాట్లు - జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి



హైదరాబాద్ మెజార్ న్యూస్ (సిటీ ప్రతినిధి): వేసవి తాపం వల్ల ఏర్పడే ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది. వివిధ అవసరాల కోసం బయటకి వచ్చే సామాన్య ప్రజలు, ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు నగరంలో ప్రధాన ఆసుపత్రులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైతు బజార్లు, మార్కెట్లు, ప్రధాన కూడళ్లు.. తదితర ప్రాంతాల్లో తాగునీరు సరఫరా చేయనుంది. ఇందు కోసం ఆయా ప్రాంతాల్లో చలివేంద్ర కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది. ఓఆర్ఆర్ పరిధిలో 70, జీహెచ్ఎంసీ పరిధిలో 31.. మొత్తం 101 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది. వీటిలో ఇప్పటికే నాలుగు కేంద్రాలు ప్రారంభమై అందుబాటులోకి వచ్చాయి. రంజాన్ నేపథ్యంలో.. మక్కా మసీదు దగ్గర వాటర్ క్యాంపులు ఏర్పాటు చేయనుంది. వాటర్ బాటిల్స్, ప్యాకెట్ల ద్వారా నీరు అందజేస్తారు. మసీదులున్న ఇతర ప్రాంతాల్లో జలమండలి ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేయనుంది. చలివేంద్రాల ఏర్పాటుతో తాగు నీటితో పాటు మురుగు నీటి నిర్వహణ కూడా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ఉండేందుకు జెట్టింగ్ మిషన్ ద్వారా మ్యాన్ హోళ్లను శుభ్రం చేయనున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు,ప్రజలకు రంజాన్ పండుగ శుభకాంక్షలు తెలిపిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు,ప్రజలకు,మీడియా ప్రతినిధులకు,మిత్రులకు,శ్రేయోభిలాషులకు టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా తరపున ప్రత్యేకంగా రంజాన్ పండుగ (ఈద్ -ఉల్ -ఫితర్) శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కేవలం తెలంగాణ రాష్ట్రమే కాకుండా యావత్ భారతదేశంలో నివసించే అన్ని కుల,మతాల ప్రజలందరు సుఖ,సంతోషాలతో,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని,ప్రపంచంలో భారతదేశం అన్ని రంగాల్లో మరింత ముందుకు దూసుకుపోవాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## దిల్‌షాద్‌నగర్‌లో శ్మశాన వాటిక స్థలంను స్వాధీనం చేసుకున్న ఆసిఫ్‌నగర్ మండల అధికార సిబ్బంది



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ రెవెన్యూ విలేజ్ మెహిదీపట్నంలోని దిల్‌షాద్‌నగర్‌లోగల సుమారు 200 గజాల శ్మశాన వాటిక స్థలాన్ని ఆసిఫ్‌నగర్ మండల అధికార,సిబ్బంది కబ్జాదారులనుంచి రక్షించి,బుధవారం అట్టి స్థలంలో ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం....టి.ఎస్.నెం.15,బ్లాక్ -ఎన్,వార్డు నెం.21,గుడిమల్కాపూర్ రెవెన్యూ విలేజ్ పరిధిలోగల 200 గజాల శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జాదారులనుంచి కాపాడి,అక్కడ ప్రత్యేకంగా తహసిల్దార్ జ్యోతి ఆదేశాలమేరకు ప్రత్యేకంగా ప్రభుత్వ బోర్డును అమర్చడం జరిగిందని డిప్యూటీ తహసిల్దార్ సునీల్‌కుమార్ తెలిపారు. ఈ స్థలంవద్ద ప్రభుత్వ బోర్డును అమర్చడంలో ఆర్.ఐ. సురేష్,మండల సర్వేయర్ ధనశ్రీతోపాటు మండల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆమోదించిన మందులు మాత్రమే విక్రయించాలి

**-ఫర్టిలైజర్ దుకాణాలల్లో ఆకస్మిక తనిఖీలు**
**-రైతులకు నాణ్యమైన విత్తనాలు, మందులు అందజేయాలి**
**-జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్**



జగదేవపూర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఆమోదించిన మందులను మాత్రమే ఫర్టిలైజర్ దుకాణాలలో విక్రయించాలని ప్రభుత్వ విరుద్ధంగా తగిన చర్యలు తీసుకుంటామని వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని జిల్లా వ్యవసాయ అధికారి కె. శివ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా జగదేవపూర్ మండలంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి కె. శివ ప్రసాద్ ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కొరకు ప్రభుత్వం ఎరువుల దుకాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందని, దుకాణదారులు ప్రభుత్వం ఆమోదించిన మందులు మాత్రమే విక్రయించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి డీలరు ఎరువుల, పురుగుమందుల మరియు విత్తన చట్టాల నిబంధనల ప్రకారం తమతమ దుకాణాలను నడుపుకోవాలని లేనిపక్షంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. గ్రామాలలో ని డీలర్ల సైతం తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు మరియు ధరల పట్టిక సరిగా నిర్వహించాలని తెలిపారు. మండలంలోని వీరభద్ర ఫర్టిలైజర్స్ మునిగడప, శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ వట్టిపల్లి, శ్రీ రామాంజనేయ ఫర్టిలైజర్స్, డీసీఎంఎస్ మరియు హాకా సర్వీస్ సెంటర్ జగదేవపూర్ దుకాణాలను తనిఖీ చేశారు. డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు మరియు ఎరువులు అందజేయాలని సూచించారు. ఆయిల్ పామ్ తోటలకు నీటి యాజమాన్యం తప్పనిసరిగా చేపట్టాలని తెలియజేశారు. ఆయిల్ పామ్ తోటలను నీటి ఎద్దడి గురి కాకుండా ఒక్కొక మొక్కకు 300 -350 లీటర్ల నీటిని అందించాలని తెలిపారు. రైతులు సాగుచేసిన వ్యవసాయ క్షేత్రాల్లో పంటలకు అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు సంబంధిత వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారులకు సమాచారం అందించి వారు సూచన మేరకు పురుగుమందులను పిచికారి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమంది డీలర్లు ప్రభుత్వం ఆమోదించని ఎరువులు మరియు విత్తనాలను అమ్మినట్లయితే స్థానిక మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారికి సమాచారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఏసంగి వరి పైరు కోసిన తర్వాత తప్పనిసరిగా పంట మార్పిడి చేయాలని అన్నారు. చేయకపోతే పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం సబ్సిడీ ధరలకు జీలుగ జనుము విత్తనాలను అందించడం జరుగుతుంది కావున వర్షాకాలంలో వరి నాట్లు వేసే రైతులు ఆ పొలాల్లో బాగు చేసుకున్నట్లయితే పంట మార్పిడితో పాటు ఎరువు గాను ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపినట్లయితే తక్కువ నీటితో పంటలను సాగు చేసుకోవచ్చని అలాగే వెద పద్ధతి ద్వారా వరిలో తక్కువ నీటితో సాగు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై పిసిబి అధికారుల తనిఖీలు



జిన్నారం మేజర్ న్యూస్: బొల్లారం పారిశ్రామికవాడలో బుధవారం పిసిబి అధికారులు తనిఖీలు నిర్వహించారు. పారిశ్రామికవాడలోని సూర్యచంద్ర మినరల్స్ వర్క్స్ డస్ట్ పొల్యూషన్ తో స్థానికులు అనారోగ్యంతో మంచాన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న ఫిర్యాదులపై పిసిబి అధికారి అజయ్ తనిఖీలు చేశారు. పరిశ్రమ తీరును స్వయంగా పరిశీలించి హెచ్చరించారు. అదేవిధంగా పారిశ్రామిక వాడలో ఘన వ్యర్థాల కాల్చివేత పై పరిశీలించి తగువిధంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిసిబి సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

## తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈద్-ఉల్-ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు.ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు .ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిదిన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రచార రథం పూజా కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల ప్రచార రథం కి పూజలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో రుద్రారం గణేష్ గడ్డ, బొల్లారం మునిసిపల్ చైర్మెన్ కొలన్ రోజా బాల్ రెడ్డి , జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో వి.హనుమంత్ రెడ్డి (బొల్లారం మునిసిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ) వి.యాది రెడ్డి, బొల్లారం మునిసిపల్ కౌన్సిలర్లు వి.వేణుపాల్ రెడ్డి , జైపాల్ రెడ్డి, రత్నం, బీరప్ప, మన్నే సతీష్ , ప్రభు, సాయి కిరణ్ రెడ్డి , శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎం.పి. టీ.సి నాయుడు, సంతోష్, శ్రీనివాస్ , వెంకటరెడ్డి , శ్రీకాంత్ చారీ ,ప్రశాంత్, ఉదయ్, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం ప్రెస్ కొత్త కార్యవర్గం ఎన్నిక

**: తొలి అధ్యక్షుడిగా గొండ రఘుపతి**





అల్లాదుర్గం,మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో నాలుగు దశాబ్దాలుగా ప్రెస్‌క్లబ్ కమిటీ లేదు. బుధవారం అల్లాదుర్గం రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద తొలిసారి ప్రెస్‌క్లబ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. తొలి అధ్యక్షుడిగా గొండ రఘుపతి(సూర్య) ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులు గా కనకంటి భూమయ్య( వార్త), ఉపాధ్యక్షులుగా మజ్జిగ వీరేందర్ (సాక్షి), దేవెళ్ళ రమేష్ (ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా కంచరి క్రిష్ణ (మనతెలంగాణ), కార్యదర్శిగా పాపయ్య ( ప్రజాపక్షం), కోశాధికారి వెంకట్ రామ్ (నమస్తే తెలంగాణ), సలహాదారుడిగా శివకుమార్, కార్యవర్గ సభ్యులుగా శేఖర్ (జనం సాక్షి), నరేష్ (దిశ),సాయిలు (ఈనాడు),రాజు (రాజ్ న్యూస్) ,శంకర్ (వెలుగు) ,నర్సింలు (రాయల్ పోస్ట్) ,రాజు (ప్రజా జ్యోతి) ఎన్నికయ్యారు. జర్నలిస్టులు ఎప్పుడూ ప్రజల పక్షమే ఉంటారని ప్రజా సమస్యలతో పాటు మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అధ్యక్షుడు రఘుపతి చెప్పారు. నాపై నమ్మకంతో అధ్యక్షుని గా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : వైద్యాధికారి స్టువర్ట్ సన్



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని లద్నూర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామాల ప్రజలు ఆరోగ్య కేంద్ర వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని బుధవారం ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ స్టువర్ట్ సన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్లకూడదని ప్రజలకు సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఎలాంటి అస్వస్థతకు గురైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందిస్తారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు గొడుగు గాని పలుచని వస్త్రాలు కానీ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఎండలో వెళ్ళినప్పుడు కాళ్లు చేతులు గుంజుతూ నీరసం అనిపించిన ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఒక లీటర్ నీటిలో కలిపి తాగాలని సూచించారు. ఎవరైనా అస్వస్థకు గురైతే స్థానిక హెల్త్ సబ్ సెంటర్ కానీ లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య చికిత్సలు తీసుకోవాలని సూచించారు

# చెట్టును ఢీకొన్న కారు..

## –యువకుడి మృతి, మరొకరికి గాయాలు





బెజ్జంకి,సూర్యన్యూస్: కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరోక యువకుడికి స్వల్ప గాయాలైన సంఘటన మండలంలోని బేగంపేట శివారులో బుధవారం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి హన్మాండ్ల సందీప్ రెడ్డి(29)అనే యువకుడు,వడ్లూర్ గ్రామానికి చెందిన పొట్ల రాజు అనే మరో యువకుడు మంగళవారం రాత్రి లక్ష్మీపూర్ నుండి గూడెం గ్రామం వస్తుండగా బేగంపేట శివారులో కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొనగా హన్మాండ్ల సందీప్ రెడ్డి అనే యువకుడు తీవ్రగాయలతో అక్కడికక్కడే మృతి చెందగా.మరో యువకుడు రాజుకు స్వల్ప గాయాలయ్యాయి.స్థానికులు గమనించి చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.మృతదేహాన్ని పోస్ట్ మార్టం కొరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.మృతుని తండ్రి హన్మాండ్ల రామచంద్ర రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

# గ్రామాల్లో నీటి సమస్య ఉండకూడదు

## –త్రాగునీటి పై అధికారులతో ప్రత్యేక సమావేశం
## –నీటి సమస్య ఉండకూడదని ఆదేశాలు జారీ
## –మండల ప్రత్యేక అధికారి శివ ప్రసాద్



జగదేవపూర్,మేజర్ న్యూస్ : మండలంలోని ప్రజలకు వర్షాలు కురిసే వరకు వారికి నీటి సమస్య రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి కె. శివ ప్రసాద్ బుధవారం రోజున అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో త్రాగునీటి సరఫరాపై మండల ప్రత్యేక అధికారి శ్రీ కె. శివ ప్రసాద్ గారు ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించి నీటి సమస్య పై ఆరా తీశారు. ఈ సమీక్ష సమావేశంలో సమావేశంలో వివిధ గ్రామాల్లో తాగునీటి సరఫరా, ఇతర సమస్యలపై ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ వర్షాలు కురిసేంత వరకు మండలంలోని ప్రజలకు త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలియజేశారు. అంతే కాకుండా ఏ గ్రామంలో నైనా నీటి సమస్య ఉన్నచో వారికి నీటి ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీ యాదగిరి, ఎంపీఓ శ్రీనివాస్ వర్మ మరియు పీర్లపల్లి, ధర్మారం గ్రామ ప్రత్యేక అధికారి వసంతరావు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం ఆదర్శ గ్రామం మల్కాపూర్ లో సక్సెస్ యూత్ సభ్యుడు బట్టికాడి రాజాగౌడ్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. వారి కుటుంబాన్ని పరామర్శించి, సక్సెస్ యూత్ తరపున ఆర్థిక సాయంగా 20 వేల రూపాయలు అందజేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది.

# పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

## – మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్,మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్



కోహెడ మేజర్ న్యూస్:రానున్న పార్లమెంటరీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్,మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌లు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి అధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్ చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తున్నాయన్నారు. అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, వంద రోజులు పూర్తయిన రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పటికైన వెంటనే రుణమాఫీ, ఎండిన పంటలకు ఎకరానికి 25 వేల నష్టపరిహారం, వరిధాన్యానికి ఐదు వందల బోనస్ వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, అవుల మహేందర్, పూల బాలయ్య, రాజేశ్వర్‌రావు, పొన్నాల లక్ష్మయ్య, భీంరెడ్డి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

## – హాజరుకానున్న హరీష్ రావు. – గులాబీ సైనికులు కదిలి రావాలి – నూనె కుమార్




కొండపాక మేజర్ న్యూస్. : బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కరువు తాండవిస్తుందని, 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఉమ్మడి కొండపాక మండల విలేకరుల సంఘం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. దుద్దెడ వైష్ణవి గార్డెన్లో వెయ్యి మంది కార్యకర్తలతో భారీ ఎత్తున సభ నిర్వహించడం జరుగుతున్నది. గులాబీ సైనికులు కదలి రావాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం కోసం మాజీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పరుపాటి వెంకటరామిరెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండలంలోని ఎంపీపీ, జడ్పిటిసి గ్రామాలలోని మాజీ తాజా సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు వస్తున్నారని అన్నారు.

# తైబజార్ వేలం పాట అదాయం 9,21,100



బెజ్జంకి,సూర్యన్యూస్: ఈ నెల 15 నుండి 30 వరకు నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల అవరణంలో బుధవారం ఆలయ ఈఓ విశ్వనాథ శర్మ అధ్వర్యంలో తైబజార్ వేలం పాట నిర్వహించారు.తైబజార్ వేలం ద్వార ఆలయానికి రూ.9,21,100 అదాయం సమకూరినట్లు ఈఓ తెలిపారు.ఉత్సవ కమిటీ సభ్యులు జెల్లా ప్రభాకర్,బర్ల రాజు,బోనగిరి ప్రభాకర్,గుభిరే స్వప్న,బెజుగం స్వప్న,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఛైర్మన్ బండారి రాములు,గ్రామస్తులు హజరయ్యారు

# పోలీసులపై దాడి చేసిన ఇద్దరు నిందితుల రిమాండ్

## –రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: పోలీస్ సిబ్బంది పై దాడి చేసిన ఘటన లో ఇద్దరు నిందితుల ను రిమాండ్ కి తరలించినట్లు రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 7వ తేదీన అర్ధరాత్రి సమయంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది బ్లూ కోర్ట్ కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తూ చిన్న గుండవెల్లి గ్రామం లో గస్తీ నిర్వహిస్తుండగా గ్రామ శివారులో కొంతమంది యువకులు మద్యం తాగుతూ గొడవ పడుతుండడం చూసిన కానిస్టేబుళ్లు వారిని ఆపే ప్రయత్నం చేయగా, అందులో గ్రామానికి చెందిన మద్దేల కరుణాకర్, ఉట్ల మధు లు పోలీస్ సిబ్బందిపై దాడి చేసి వారిని గాయపరిచి విధులకు ఆటంకం కలిగించినట్లు తెలిపారు. కానిస్టేబుల్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# చేవెళ్ల పార్లమెంట్‌లో బిజెపి గెలుపు ఖాయం

- దేశం కోసం ధర్మం కోసం బిజెపి
- ప్రపంచంలోనే అతి శక్తివంతమైన నాయకుడు ప్రధాని మోడీ
- కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి
- మచ్చలేని నాయకుడు చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి
- కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- అన్ని వర్గాల ప్రజలు బిజెపికే మద్దతు
- మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతి శకవంతమైన నాయకుడు దే భారత ప్రధాని కావడం దేశ ప్రజల చేసుకున్న అదృాఎష్టం అని అన్నారు. మోడీ మచ్చలేని నాయకుడని కొనియాడారు. చేవెళ్ల నియోజకవర్గం లో సైతం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజల కోసం సేవలందించే నాయకుడని కొనియాడారు. ఐదు దశాబ్దాల పాటు దేశాన్ని కాంగ్రెస్ పాలించిందని స్వతంత్ర్యాన్ని తెచ్చిన పార్టీగా, రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ అని ప్రచారం చేసుకొని అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు ఎన్నికల్లో గెలవడం కోసం జిల్లాల వారీగా డిక్లరేషన్లు ప్రకటించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పుడు చేస్తుంది ఏమిటని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీగా కేసీఆర్ ను కాంగ్రెస్ ప్రశ్నించి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేశారని విమర్శించారని కార్పొరేషన్లు పెట్టి, తప్పుడు జి ఎస్ డి బి ప్రకటించి ఎఫ్ ఆర్ బి ఎం పెంచుకున్నారని కాంగ్రెస్ నేతలు చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఇచ్చే హామీలు అమలవుతాయో లేదో అన్న సోయి ఉండాలి కదా అని. సోయి ఉండి, ఎన్ని అబద్ధాలైనా చెప్పి, అవగాహన ఉండి హామీలిచ్చారన్నది కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలన్నారు. అధికారం లేని నాడు ఒకమాట, ఉన్ననాడు మరో మాట కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారున్నారు. తెలంగాణ రైతుల్లారా 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రుణమాఫీ దేవుడెరుగు పాత బకాయి కేసీఆర్ చెప్పిన లక్ష రూపాయల మాఫీ కూడా రింగ్ రోడ్డు అమ్మినడబ్బులు వడ్డీకి సరిపోయాయి కానీ అసలు ఇంత వరకు తీరలేదన్నారు. వెంటనే రెండు లక్షల రూపాయల రుణాలు తెచ్చుకోవాలని రేవంత్ చెప్పారని అన్ని చానలళ్ళల్లో వీడియో ఫుటేజ్ ఉందన్నారు కేసీఆర్ ఎంతిస్తే అంతకంటే ఎక్కువ ఇస్తానని హామీలిచ్చారు. పదవిలోకి రావాలనా ఆశ తప్ప ప్రజల సమస్య తీర్చాలన్న తపన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఏ ఒక్కరికి లేదన్నారు. దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం, చేవెళ్ల నియోజకవర్గం లో ఎంపీగా హోండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపొందడం ఖాయమని చందమనేని స్రవంతి ధీమా వ్యక్తం చేశారు.

# మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ అవరణంలో ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి: బొల్ల శివశంకర్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతిబావూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి ప్రజా బాహుళ్యం కోరుకుంటునందున రేవు వూలే జయంతి కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని స్పష్టమైన ప్రకటన చేయాలని యునైటెడ్ వూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్లా శివశంకర్ కోరారు మహాత్మా జ్యోతిబా వూలే బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్నే పణంగా పెట్టి, అట్టి సమాజం చదువుకుంటేనే వారికి రావలసిన హక్కులను పొందగలరనే ఆలోచనతో చదువు ద్వారానే బడుగుల, బలహీన వర్గాల జీవితాలలో మార్పు సాధ్యం అవుతుందని దానికోసమే తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు నమ్మిన ఆశయం కోసం తన భార్యను తీసుకొని వూణే నగరం తో పాటు వివిధ ప్రాంతాల్లో పాఠశాలలు ఏర్పాటు చేసి సూర్యులకు విద్య ఏంటని అవహేళన చేసిన బ్రాహ్మణిక సమాజాన్ని ఎన్నో కష్టనష్టాలకు వచ్చి విద్య నేర్పిన గురువు అని కొనియాడారు కేవలం చదువుతోనే సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం తోపాటు, ప్రశ్నించే తత్వాన్ని పెంచుకుంటారని మహిళలకు విద్య నేర్పారు 18వ శతాబ్దంలో బాల్యవివాహాలు సతీసహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా అనేకపోరాటాలునిర్వహించారు వితంతువులకు వునర్వివాహాలు ప్రోత్సహిస్తూ వారి జీవితాలలో నూతన ఆనందాలు వెళ్ళు విరిసేలా చేశారు ఆనాటి సమాజంలో శూద్రులకు చదివిందుకని బ్రాహ్మణ సమాజంని వ్యతిరేకిస్తూ తన భార్యకు చదువు నేర్పించి ఆమె ద్వారా ఆనాటి సమాజంలోని స్త్రీలకు విద్య నేర్పించిన మహనీయుడు అన్నారు మహనీయుడు సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహాత్మా జ్యోతి రావ్ వూలే అలాంటి మహనీయుడి విగ్రహాన్ని తెలంగాణ అసెంబ్లీలో ఏర్పాటు చెయ్యాలని మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కవిత సారథ్యంలోని యునైటెడ్ వూలే ఫ్రంట్ పలు విజ్ఞాపనలు ఇస్తూ ప్రభుత్వాన్ని పలు దఫాలుగా డిమాండ్ చేసిందన్నారు అయినా రాష్ట్ర ప్రభుత్వం వూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణంలో ఏర్పాటు చేయాలని ఆలోచన స్పష్టం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలి రేవు అనగా ఏప్రిల్ 11.న మహాత్మ జ్యోతి రావ్ వూలే జయంతిని వురస్కరించుకొని అసెంబ్లీ ఆవరణలో వూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పైన స్పష్టమైన ప్రకటన చెయ్యాలని వూలే యునైటెడ్ ఫ్రంట్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలను కనీస గౌరవం లేదని , అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన మహనీయుని విగ్రహాన్ని ఈ ప్రభుత్వం అసెంబ్లీలో ఎర్పాటు చేయకుండ బడుగు బలహీన వర్గాల మనోభావాలను లెక్కలోకి తీసుకోకపోవడం అక్షయపనీయమన్నారు ఈ ప్రభుత్వానికి బిసిలు అంటే చులకనగా ఉందని దానికి ఉదాహరణ కులగణన చేయించి బిసి జనాభా ప్రాతిపదికన వారికి రావాల్సిన నిధులు, రాజకీయ వాటా ఇస్తామని చెప్పి ఎన్నికలలో ఓట్లు దండుకుని అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బిసిలను మోసం చేస్తుందని, పార్లమెంటు ఎన్నికలను దృాఎష్టిలో పెట్టుకుని కుల గణన చేపడుతాం అని ప్రకటన చేసినారు. అసెంబ్లీలో వూలే విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యలేని ఈ ప్రభుత్వం బిసిల అభివృాఎద్ధి కోసం ఏదో చేస్తామని చెబితే నమ్మడానికి బిసిలు సిద్ధంగా లేరు రేవు జరిగే వూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఈ విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వకపోతే ఇప్పుడు జరిగే పార్లమెంటు ఎన్నికలలో బిసిలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## లంగర్‌హౌజ్‌లోని సంగం దేవాలయంలోని శ్రీరామచంద్రజీ మఠ్‌లో ప్రారంభం అయిన శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: లంగర్‌హౌజ్ సంగం దేవాలయంలోని శ్రీరామ చంద్రజీ మఠ్‌లో బుధవారం రాత్రి శ్రీరామ నవమి బ్రహోత్సవాలు అంగరంగ వైభవంగా మఠాధిశులు శ్రీమహంత్ రాహుల్‌దాస్ బాబా స్వామిజీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. బ్రాహ్మణ వేద పండితుల వేద మంత్రాలమధ్య ఘనంగా శ్రీరాములవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యారు. ఈ సందర్భంగా మఠాధిపతి రాహుల్‌దాస్ మహరాజ్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదినుంచి ఈనెల 18వ తేదివరకు సంగం దేవాలయం మఠంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలను ప్రతి ఏటా మాదిరిగాను ఈసారికూడ భారీ ఏత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈనెల 13వ తేదిన సాయంత్రం 6.00 గంటలకు శ్రీ శ్రీనివాసుల కళ్యాణం,ఈనెల 14వ తేదిన సాయంత్రం 6.00 గంటలకు శ్రీలక్ష్మి నర్సింహ్మాస్వామివారి కళ్యాణం, ఈనెల 17వ తేదిన ఉదయం 10.00 గంటలకు శ్రీసీతారాముల కళ్యాణం వేడుకలను కనివిని ఏరుగనిరీతిలో నిర్వహించేందుకు భారీగా సన్నాహాలు,ఏర్పాట్లను చేపడుతున్నట్లు ఆయన



తెలిపారు. ఈనెల 18వ తేదిన చక్ర స్నానం కార్యక్రమంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని,ఈ వేడుకల్లో పెద్ద ఏత్తున భక్తులు తరలివచ్చి,స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ప్రారంభ పూజ కార్యక్రమంలో చుడిబజార్‌లోని శ్రీజగన్నాథ్ మఠాధిపతి శ్రీ బాలయోగి బ్రహ్మశ్రీ అమృత్‌దాస్ మహరాజ్ ఖాకీకూడ ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పాత నగరంలో మజ్లీస్ ఆగడాలు,దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాలంటే బిజెపికే పట్టంకట్టండి

**-కె. మాధవిలత**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో మజ్లీస్ పార్టీ ఆగడాలు,దౌర్జన్యాలు పెచ్చరిల్లిపోతున్నాయని,రాబోవు ఏన్నికల్లో మజ్లీస్ పార్టీని ఓడించేందుకు పార్టీ కార్యకర్తలందరు ఇప్పటినుంచే వీర సైనికులుగా పనిచేసి,భాగ్యనగర్‌లో కషాయం జెండాను ఏగురవేసి,బి.జె.పి. పార్టీ సత్తాను చాటిచెబుతామని బి.జె.పి. హైదరాబాద్ నియోజకవర్గం లోక్‌సభ అభ్యర్థి కె. మాధవి లత పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో హైదరాబాద్ లోక్‌సభ పార్టీ కార్యకర్తల సన్నాహాక ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కె. మాధవి లత మాట్లాడుతూ ప్రతి సారి జరిగే లోక్‌సభ ఏన్నికల్లో మజ్లీస్ పార్టీ అక్రమ మార్గంలో భారీగా పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగుకు పాల్పడి,ఏన్నికల్లో గెలుస్తుందని,నీతి నిజాయితీగా ఏన్నికల్లో పోటీచేస్తే,మజ్లీస్ పార్టీ ఓటమి పాలుకావడం ఖాయమన్నారు. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో తమ పార్టీ కార్యకర్తలు,నేతలే తనకు కొండంత బలమని,వారి బలంతో తాను నియోజకవర్గంలో ఏన్నికల ప్రచారం నిర్వహించి,కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలనుకల్సి,వారి సాధక,బాధలను అడిగితెలుసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. మైనార్టీ మహిళలకు తమ పార్టీ ఆనేక పథకాలను అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర ఏన్నికల కమీషన్ ధర్మబద్ధంగా,న్యాయబద్ధంగా పాత నగరంలో ఏన్నికలు నిర్వహించేదిశగా తగిన విధులను నిర్వహించాలన్నారు. అన్యాయాలు,అక్రమాలు,మోసాలు,ధౌర్జన్యాలు ఏక్కువ కాలం నడవదని,ఇప్పటివరకు పాతనగరంలో మజ్లీస్ పార్టీ పాత నగర ప్రజల జీవితాలతో చెలగాటం ఆడి,మతాన్ని అడ్డుపెట్టుకుని,ఏన్నికల్లో గెలుస్తుందని ఆమె విమర్శించారు. తమ పార్టీ అన్ని వర్గాల ప్రజల పండుగల్లో ప్రజలను కలుస్తుందని, మజ్లీస్ పార్టీ హిందూవుల పండుగల్లో కలువడానికి పక్షపాతం చూపుతారని ఆమె గుర్తు చేశారు. ఈసారి జరిగే హైదరాబాద్ లోక్‌సభ ఏన్నికల్లో 40సంవత్సరాల చరిత్రను తిరిగరాజేందుకు బి.జె.పి. కంకణం కట్టుకుందని ఆమె జోస్యం పలికారు. కాంగ్రెస్ పార్టీ రజాకార్లతోకల్సి వారికి మద్దతు ఇస్తుందని,అందుకే బి.ఆర్.ఎస్.ను వదిలిపెట్టి, మజ్లీస్ పార్టీ కాంగ్రెస్‌తో జతకలిపి,తిరిగి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందని ఆమె విమర్శించారు. ఈసారి జరిగే లోక్‌సభ ఏన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ ఏన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే, పాత నగరాన్ని బంజారహిల్స్,జూబ్లీహిల్స్‌లాగా అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సన్నాహాక సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఏమ్మెల్సీ ఎస్. రామచంద్రరావు,బి.జె.పి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వేంకటేశ్వర్లు, పార్లమెంటరి ప్రభారి అట్లూరి రామకృష్ణ, గోల్కొండ జిల్లా అద్యక్షులు వి. పాండు యాదవ్,భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సురేందర్‌రెడ్డి,అల్వాల ఇంద్రసేనారెడ్డితోపాటు పలువురు పార్లమెంట్ కన్వీనర్లు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేతలు,బూత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునలో ఘనంగా కాన్వకేషన్ డే

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలింపియాడ్ స్కూల్ లో బుధవారం మాంటిస్సోరి విద్యార్థులకు కాన్వకేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నల్ల గౌనులతో విశేషంగా ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లా డుతూ చిన్నారులకు పాఠశాల పట్ల మక్కువ పెంచడానికి తమ పాఠశాలలో ప్లే వే పద్ధతి లో బోధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాలమైన ఇండోర్, అవుట్ డోర్ ప్లే గ్రౌండ్‌తో పాటు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసి చిన్నారుల మానసిక వికాసంతో పాటు శారీరక వికాసానికి కృసి చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల గ్రహణ శక్తిని పెంపొందించడానికి థీమ్ బేసిడ్ బోధనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు విఠల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ జి. రజనివిఠల్‌రెడ్డి, సి.ఏ.ఓ.ఏ. శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. లక్ష్మి, ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్న బీజేపీ

● సదస్సు వాల్ పోస్టర్ ఆవిష్కరణ. ● ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ●డాక్టర్ దిడ్డి సుధాకర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశంలో మతతత్వ పాలనా లక్ష్యాన్ని సాధించడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ విలువలను క్రమబద్ధంగా ధ్వంసం చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృాఎత్వం యొక్క విలువల సాక్షాత్కారానికి హామీ ఇస్తున్న భారత రాజ్యాంగాన్ని దేశ తిరోగమన శక్తులు పార్లమెంట్ సాక్షిగా అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈ నెల 14 న డా. బి.ఆర్. అంబెద్కర్ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక వాదాన్ని రక్షించాలి అనే అంశంపై హైదరాబాద్ లో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కమిటీ నిర్వహిస్తున్న సదస్సు వాల్ పోస్టర్ ను ఆప్ నేతలతో కలిసి డాక్టర్ దిడ్డి సుధాకర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... ప్రధాని మోడీ తన నియంతృాఎత్వ ధోరణితో దేశ రాజ్యాంగంతోపాటు ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని ఖుని చేస్తున్నాడని,



నాలుగు ప్రజాస్వామ్య స్తంభాలను కూల్చివేస్తున్నాడని తెలిపారు. ప్రజాస్వామ్యానికి అవసరమైన జవాబుదారీతనం పాలనా కొనసాగించకుండా, ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష రాజకీయ నాయకులు మరియు అసమ్మతివాదులను చట్టబద్ధంగా అణిచివేసేందుకు మోడీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలను ఉపయోగించుకుంటుందని తెలిపారు. భారత రాజ్యాంగానికి బదులు మనుస్మృాఎతి ప్రవేశపెట్టడం ఆలోచన అత్యంత ప్రమాదకరమైనదని, దింతో ప్రజాస్వామ్య భద్రతలన్నీ విస్మరించబడుతాయని తెలిపారు. భారత రాజ్యాంగానికి వచ్చే ఏదైనా ముప్పు ప్రజల జీవితాలను కష్టతరం చేస్తుందని, బీజేపీ బెదిరింపులకు వ్యతిరేకంగా నిలబడి, ప్రతిఘటించి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని రక్షించుకోవాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, సోషల్ మీడియా ఇంచార్జ్ సోహేల్, నేతలు టి. రాకేష్ సింగ్, శివాజీ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# పోలాండ్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు చంద్ర భాను ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: పోలాండ్ తెలుగు అసోసియేషన్, పోలాండ్ రాజధాని అయిన వార్సాలో ఎంతో ఘనంగా క్రోధి నామ సంవత్సర ఉగాది, ఆ సంస్థ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. పోలిన్ మ్యూజియం ప్రాణంగం తెలుగుదనంతో, పండుగ సందడి వాతావరణంతో తొణికిసలాడింది. పోలాండ్ నలుమూలల నుంచి ప్రవాస తెలుగు ప్రజలు ఈ వేడుకలకు తరలి వచ్చారు.భారత రాయబారి నగ్మా మల్లిక్, యురోపియన్ పార్లమెంట్ మెంబర్స్ విదేశీ వ్యవహారల నుండి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలుగు వేడుకలు పోలాండ్లో తెలుగు సంస్కృాఎతిని, భాషను ప్రోత్సహించడంలో ఒక మైలురాయిగా నిలిచిపోయాయి.సాంస్కృాఎతిక శాఖను నిర్వహిస్తున్న స్వాతి అక్కల, నిహారిక గుండ్రెడ్డి, భవాని కందుల ఆధ్వర్యంలో నిర్వహించి న చిన్న పిల్లల తెలుగు నాటకం,ఏకపాత్రాభినయం (పోతన, అల్లూరి సీతారామరాజు,తెనాలి రామకృాఎష్ణ, రుదప్రదేవి, యమలోక యమ) అందరిని అలరించాయి.అధ్యక్షులు చంద్రభాను ఆహుతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉగాది ఉత్సవాలలో పాల్గొన్న ప్రతిఒక్కరికి, తెలుగు కళలను నేర్చుకుంటున్న పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను కృాఎతజ్ఞతాభివందనం అందించారు.ఈ కార్రకమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన విశ్వశాంతి గదేపల్లి, అనురాధ శ్రీనాధుని వారి వాక్చాతుర్యంతో కార్యక్రమాన్ని నడిపించారు. ఈ కార్యక్రమాన్ని లిటిల్ ఇండియా పోలండ్ వారు సమర్పణ చేయగా వారితో పాటు 25 పాపులర్ ఇండియన్ పోలండ్ బ్రాండ్స్ స్పాన్సర్స్ గా వ్యవహరించి ఈ వేడుకలను ఎంతో ఘనంగా, చేయటానికి సహకరించిన వారందరికీ (పిఓటీఏ) కృాఎతజ్ఞతలు తెలియచేశారు. 450 పైగా విచ్చేసిన అతిథులకు ప్రియా ఫుడ్స్, తెలుగు ఫుడ్స్, ఇండియా గేట్ బాసుమతి రైస్ ప్రొడక్ట్సు ను, ఇండియా లాంజ్ రెస్టారెంట్, దియా రెస్టారెంట్ వారు స్పెషల్ కూపున్స్ ను లక్కీ డ్రా ద్వారా 200 మందికి పైగా అందచేశారు.ఈ కార్యక్రమానికి వన్నె తెచ్చేందుకు మన తెలుగు ప్రముఖ ప్లేబాక్ సింగర్ అయిన పృాఎథ్వి చంద్ర, సాకేత్ కొమండూరి, మనీషా ఈరాబత్తుని ,వారి బ్యాండ్ తో.. లైవ్ కాంటాక్ట్సు నిర్వచించి అక్కడి తెలుగు వారిని ఎంతగానో రంజింపచేశారు. వారి అద్భుతమైన పాటలతో వచ్చిన యువతను ఉర్రూతలూగిం చారు. ఈ ఘనమైన విజయంలో కీలక సభ్యులు శశి కాట్రగడ్డ, శ్రీదేవి, రాజ్యలక్ష్మి ధూమంత రావు, ఆషా పెరుమాళ్ల, సందీప్ శ్రీనాధుని , సురేశ్ పెరుమాళ్ల, బాపిరాజు ధూమంత రావు, శైలేంద్ర గంగుల, ప్రవీణ్ వెలువోలు, రామ సతీష్ రెడ్డి, సుబ్బిరామ రెడ్డి గుండ్రెడ్డి, కిరణ్మయి, సహృాఎతి, భవాని, విద్యార్థులు కీలక పాత్ర పోషించారాని వ్యవస్థాపకులు చందు కాట్రగడ్డ, చంద్ర అక్కల పేర్కొన్నారు. మాకు ఈ వేడుకలు మరిచిపోలేని మధుర అనుభూతులు మిగిల్చాయి అని సాకేత్,పృాఎథ్వి చంద్ర,మనీషా ఆనందం వ్యక్తం చేసారు.

## ఈస్ట్ జోన్ డిసిపి రావుల గిరిధర్‌ను సత్కరించిన సేనా అధ్యక్షులు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు శ్రీరామ నవమి మహా శోభయాత్రను పురస్కరించుకుని ఈస్ట్ జోన్ డి.సి.పి. రావుల గిరిధర్ ఆధ్వర్యంలో సిద్దిఅంబర్‌బజార్‌లోగల తారా ఇంటర్నేషనల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు పాల్గొని ప్రత్యేకంగా డి.సి.పి. రావుల గిరిధర్‌ను ఘనంగా సత్కరించి,మహా శోభయాత్రకు తమవంతు పోలీసులకు పూర్తి సహకారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేనా నేతలు సూర్య శుక్లా, ఏర్రం శ్రీనివాస్‌రావు,రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో జరిగిన ఉగాది వేడుకల్లో టిపిసిసి.వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సత్కరించిన మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉగాది పండుగను పురస్కరించుకుని మంగళవారం గాంధీ భవన్‌లో జరిగిన ఉగాది పండుగ వేడుకల్లో భాగంగా మాజీ కార్పొరేటర్,ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ఐందాల మిత్ర కృష్ణ ప్రత్యేకంగా ఏమ్మెల్సీ,టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌నుకల్సి శాలువాకప్పి,ఘనంగా సత్కరించి, ఉగాది పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## శ్రీమహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జి. ఆంజనేయులు ముదిరాజ్....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉగాది పండుగను పురస్కరించుకుని మంగళవారం మధ్యాహ్నం జియాగూడ కురుమబస్తీ సమీపంలోగల శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ జి. ఆంజనేయులు ముదిరాజ్, ఆయన సతీమణి జి. లతా,బి.జె.పి. సీనియర్ నేత సుదర్శన్ ముదిరాజ్,మాజీ డైరెక్టర్ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ప్రత్యేకంగా అందరికి ఉగాది పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## మక్కా మజీద్‌వద్ద స్వీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట ఎన్నికల సంఘం అధికారి సర్ఫరాజ్ అహ్మద్

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నేషనల్ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చార్మినార్‌లోని మక్కా మజీద్‌వద్ద స్వీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి సర్ఫరాజ్ అహ్మద్,హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా ప్ల కార్డులు చేతపట్టుకుని“ నథింగ్ లైక్... వోటింగ్.... ఐ వోట్ ష్యూర్” అనే ప్ల కార్డులను చేతపట్టుకుని నినాదాలు చేశారు.

## త్రాగునీటి సరఫరా ఇబ్బందులను
# సత్వరమే పరిష్కరించాలి

- పక్క ప్రణాళికతో త్రాగునీటి సరఫరా
- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధర పై కొనుగోలు
- పాఠశాలలో మౌలిక వసతుల పనులు అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా పూర్తి చేయాలి
- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బల నియంత్రణ చర్యలు చేపట్టాలి.
- త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పన పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి






రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; త్రాగునీటి సరఫరా లో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని , ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వేసవికాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చేవరకు త్రాగు నీటి సరఫరా అంశం పై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. వార్తా పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక ,నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు , నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. త్రాగు నీటి సంబంధించి ప్రజలు ఎక్కడ అందోళనలు చేయాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని సీఎస్ తెలిపారు.వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉన్నామని, ఇటీవల సామాజిక మాధ్యమాల్లో, వార్తా పత్రికలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందుల గురించి వచ్చిన అంశాలను, వాటికి గల కారణాలు, ఆ సమస్యలను పరిష్కరించిన తీరు వివరాలను సీఎస్ అడిగి తెలుసుకున్నారు.ప్రతి జిల్లాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, టెయిల్ ఎండ్ ప్రాంతాలు త్రాగు నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని,పట్టణాలలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గురించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరా ను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు అంశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర పై పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరితగతిన సంబంధిత రైతుకు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలకు కనీస మౌలిక సదుపాయాల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని , పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని , ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలకు ఉన్న ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన మీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు.వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులను వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష సమావేశం నిర్వహించి, జిల్లాలో నీ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో, త్రాగునీరు అందించే వనరులను గుర్తించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తాగునీరు సరఫరా చేయాలన్నారు,ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ప్రారంభించిన సెంటర్స్ ల్లో ధాన్యం కొనుగోలల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ చర్యలు తీసుకోవాలని, సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు, గుర్తించిన ప్రభుత్వం పాఠశాలల్లో అత్యవసర పనులు వచ్చే విద్యా సంవత్సరం లోపు పూర్తి చేయాలని, ఎండ కాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు అవసరమైన విధంగా ప్రణాళిక ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ అందించాలని, సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, మెప్మా పీడీ ఇందిరా, మున్సిపల్ కమిషనర్స్, మిషన్ భగీరథ ఈఈ కమలాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన అదనపు కలెక్టర్ (రెవెన్యూ )వేంకటేశ్వర్లు రైతులు దళారులను ఆశ్రయించవద్దు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు( రెవెన్యూ) అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ (2023-24) ధాన్యం కొనుగోళ్ల సజావుగా నిర్వహించాలన్నారు . హవేలీ ఘనపూర్ మండలంలోని శమ్నాపూర్ గ్రామం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం చేయవద్దని ఆయన స్పష్టం చేశారు.

### మద్దతు ధరకే విక్రయించాలి.

రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్లు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు వెంకటేశ్వర్లు వెల్లడించారు. టార్పాలిన్లు ,తూకం వేసే యంత్రాలు ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం చూసే మెషిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల అధికారులు బ్రహ్మ రావు ,హరికృష్ణ , తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బొల్లారం మున్సిపాలిటీలో తనిఖీలను ముమ్మరం చేశారు.సీఐ గంగాధర్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలోని గండి గూడెం కు వెళ్లే ప్రధాన రహదారి లో వాహన తనిఖీలతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రాలు లేని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారికి చాలాన్లు వేశారు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక నిఘాతో తనిఖీలు చేపడుతున్నారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, ఎస్సై దశరథ్, ఏఎస్ఐ నారాయణ, రాజేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి

జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు

జగదేవపూర్,మేజర్ న్యూస్ : నేడు జగదేవపూర్ మండల కేంద్రంలోని మూడు గంటలకు కేశిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించే మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డీ సి ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి లు హాజరవుతున్నారు కావున మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

